ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.12.11.2024 సమయం.13.10 గంటలు

1. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 14 వ తేదీన హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు.
2. తెలంగాణలో, అమృత్ టెండర్లకు సంబంధించి కుంభకోణం జరిగిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారకరామారావు ఆరోపించారు.
3. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోలుకు ఈ ఏడాది పొరుగు రాష్ట్రాల కొనుగోలు దారులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని అధికారులు తెలిపారు.
4. ఈరోజు ప్రజాసేవా ప్రసార దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

-------------------------

**ప్రజాపాలన విజయోత్సవాలు.... :**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీన హైదరాబాద్ఎల్.బి.స్టేడియంలో విద్యాదినోత్సవాన్ని నిర్వహించనున్నారు. సుమారు 14 వేల మంది విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొననున్నట్టు రాష్ట్ర

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈనెల 14 తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని శాంతి కుమారి తెలిపారు.

**(PN)**

-----------------------------

**ఢిల్లీ లో ప్రెస్ మీట్ లో కేటీఆర్ కామెంట్స్**

అమృత్ పథకం టెండర్లకు సంబంధించి తెలంగాణలో కుంభకోణం జరిగిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారకరామారావు ఆరోపించారు. ఈ కుంభకోణం విషయమై తగిన వివరాలతో ఇప్పటికే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కు తాము లేఖ రాసినట్టు ఆయన తెలిపారు. ఈ కుంభకోణానికి సంబంధించి విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్టు తేలితే వెంటనే టెండర్లను రద్దు చేయాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని, బీజేపీ నేతలను నిలదీసేందుకు ఢిల్లీకి వచ్చినట్టు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిదికి చెందిన కంపెనీకి ఒక వెయ్యి 137 కోట్ల రూపాయల పనులు కట్టబెట్టారని ఆరోపించారు. బంధువులఫార్మా కంపెనీ కోసం ముఖ్యమంత్రి కోడంగల్ ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నారని అన్నారు.

**(DESK)**

-----------------------

**పత్తి.. khammam**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో ,ఈ సంవత్సరం పొరుగు రాష్ట్రాల కొనుగోలుదారులు , ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా రాజస్థాన్, పంజాబ్, హరియాణా, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లపై దృష్టి పెట్టారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ ఏడాది పంట దెబ్బతినటంతో ఆయా రాష్ట్రాల జిన్నింగు మిల్లుల యజమానులు ఖమ్మం మార్కెట్లో పత్తి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఈ రోజు సుమారు 30 వేల పత్తి బస్తాలు రావటంతో మార్కెట్ మొత్తం పత్తి బస్తాలతో నిండిపోయింది. క్వింటాలు పత్తి గరిష్ఠ ధర 6 వేలా 850 రూపాయలు, కనిష్ఠ ధర 6 వేలా 700 రూపాయల వంతున ధర పలుకుతోంది. ఈ సీజన్లో ఇంత పెద్దమొత్తంలో పత్తి మార్కెట్ కు రావటం ఇదే తొలిసారి.

**(పిటిసి, ఖమ్మం)**

--------------------

**SANGAREDDY పత్తి:**

సంగారెడ్డి జిల్లాలో పత్తి జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాటుచేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో. ... ఈరోజు కొనుగోళ్ళు మందకొడిగా సాగుతున్నాయి. జిల్లాలో 15 జిన్నింగ్ మిల్లుల వద్ద, 5 మార్కెట్ యార్డులలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు

ఏర్పాటు చేసింది. జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు మంచిమద్దతు ధర లభించేట్టు చూడాలని, కొనుగోళ్ళు పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు...

**(పిటిసి,సంగారెడ్డి)**

-----------------------------

**భద్రాద్రి కొత్తగూడెం**

నిషేదిత సీపీఐ మావోయిస్టుల కదలికలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని సారపాక ఐటీసీ గెస్ట హౌస్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్దిని అడ్డుకుని, అబివృద్ది నిరోధకులుగా మారిన మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితగతులను డీజీపీకి వివరించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుని, అబివృద్ది నిరోదకులుగా మారిన మావోయిస్టుల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ-ఛత్తీస్ గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పని చేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డీజీపీకి ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం చేసుకుంటూ మావేయిస్టుల కదలికలపై నిరంతర నిగా ఉంటాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలోని ఏఝెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం,వరాణా ఇతర సంక్షేమ పథకాలు అందింటడానికి కృష్ చేస్తునన్నానమని అన్నారు.

**(PTC)**

-----------------------------------

**బాలోత్సవం కార్యక్రమం....**

నిజామాబాద్ లో ఈ రోజు నుండి బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయి. బాలలో సృజనాత్మకతకు పదును పెట్టేందుకు దీనిని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని వివిధ ప్రాంతాలనుంచి విద్యార్థులు పాల్గొంటున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నారులకు 15 అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

**(పిటిసి, నిజామాబాద్)**

-------------------------

**క్రీడలు...khammam**

రాబోయే ఒలంపిక్స్ లో రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. నిన్న రాత్రి మంత్రి, ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆవరణలో పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలను ప్రారంభించారు. 3 రోజుల పాటు పోటీలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 20 చోట్ల ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

**(పిటిసి, ఖమ్మం)**

----------------------------

**PUBLIC SERVICE-BROADCASTING DAY**

ఈరోజు ప్రజాప్రసార సేవా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1947 సంవత్సరంలో ఇదే రోజున మహాత్మాగాంధీ ఢిల్లీలోని ఆకాశవాణి స్టూడియో నుంచి ప్రసంగం చేశారు. దేశవిభజన సందర్భంలో నిరాశ్రయులైన వారు హర్యానాలోని కురుక్షేత్రలో తాత్కాలిక నివాసం ఏర్పరచుకోగా గాంధీజీ వారిని స్వయంగా కలుసుకోలేకపోయారు. తమ సందేశాన్ని రేడియో ద్వారా ఆయన అందించాలని అనుకున్నారు. ఆ విధంగా ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు. ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో ఈ సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

**(NSD)**

---------------------------

**కుటుంబ సర్వే-సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అవగాహన కల్పించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో, సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామాలలో ప్రదర్శనలో పాల్గొంటున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

**(పిటిసి, రాజన్నసిరిసిల్ )**

------------------

**నల్లగొండ వైద్యశిబిరం..**

పోలీస్ సిబ్బంది, అధికారులు తమ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని, నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ సూచించారు. పోలీస్ కార్యాలయంలో ఈ రోజు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.. శిబిరంలో అధికారులకు, సిబ్బందికి వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

**(పిటిసి, నల్లగొండ)**

----------------------

**సదరం శిబిరం:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఈనెల 20 వ తేదీ నుంచి నుంచి 22 వ తేదీ వరకు సదరం శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య కళాశాల సూపరింటెండెంట్ లక్ష్మినారాయణ తెలిపారు. ఈ నెల 20న ఆర్థో, 21న మానసిక, 22న కంటిచూపు, వినికిడిపై సదరం శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. దివ్యాంగులు - మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని, సదరం శిబిరంలో పాల్గొనాలని తెలిపారు.

**(పిటిసి, రాజన్న సరిసిల్ల)**

-----------------------

**వరంగల్ కార్తీక దీపోత్సవం.....**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. నిన్న రాత్రి వరంగల్ భద్రకాళి దేవాలయంలో కార్తీక దీపోత్సవం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.

**(వరంగల్ జిల్లా-పీటీసీ)**

--------------------------

**లక్ష దిపోత్సవం..**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కార్తీక మాసం సందర్భంగా నిన్న రాత్రి లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శాసన సభ్యుడు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవచనకర్త బాచంపల్లి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

**(పిటిసి, మంచిర్యాల)**

----------------------

**సిద్ధిహనుమాస్ ఆసిఫాబాద్ జిల్లా పిటిసి**

ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ మండలం టోంకిని సిద్ది హనుమాన్ ను కార్తీక ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుంటున్నారు. గత 25 సంవత్సరాలుగా కాగజ్ నగర్ నుండి వేలాదిమంది భక్తులు 26 కిలోమీటర్లు పాదయాత్ర చేసి టోంకిని సిద్ధి హనుమాన్ దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

**(పిటిసి, ఆసిఫాబాద్)**

------------------------